www.sakshieducation.com

**SAE-106**

# 2012

# PAPER V

*Time : 3 Hours* *Max. Marks : 150*

---

***Note :***

*(i)* *The candidate has to answer **10** questions @ **5** questions from Section I and **5** questions from Section II. Each question carries **10** marks.*

*(ii)* *The candidate has to answer all the 4 questions **compulsorily** from Section III.*

*(iii)* *Give the steps of calculation in each question for Section I and II.*

*(iv)* *Calculators, not programmable, are allowed in the examination.*

*(v)* *The Question Paper is set in English and translated into Telugu language. The English version will be considered as the authentic version for valuation purpose.*

సూచనలు : (i) అభ్యర్థి **10** ప్రశ్నలకు సమాధానము వ్రాయాలి. విభాగము *I* నుండి **5** ప్రశ్నలు, విభాగము *II* నుండి **5** ప్రశ్నలు వ్రాయాలి. ప్రతి ప్రశ్నకు **10** మార్కులు.

(ii) విభాగము *III* నుండి అభ్యర్థి అన్ని ప్రశ్నలకు సమాధానము వ్రాయాలి.

(iii) విభాగము *I* మరియు విభాగము *II* లోని ప్రతి ప్రశ్నకు గణన విధానమును విశదీకరింపుము.

(iv) ప్రోగ్రాము చెయ్యలేని గణనయంత్రములను (కాల్క్యులేటర్) పరీక్షలో అనుమతించెదరు.

(v) ప్రశ్నపత్రము ఇంగ్లీషులో తయారుచేయబడి తెలుగు భాషలోకి తర్జుమా చేయబడినది. సమాధాన పత్రము వాల్యూ చేయునపుడు ఇంగ్లీషు ప్రశ్నపత్రము ప్రామాణికముగా తీసుకొనబడును.

---



www.sakshieducation.com

www.sakshieducation.com

## SECTION I
### భాగము I

1\. (a) Three partners Ravi, Chandra and Shekhar start a business. Thrice Ravi's capital is equal to four times Chandra's capital and Chandra's capital is thrice Shekhar's capital. Out of a total profit of ₹ 16,500 at the end of the year, what is Ravi's share ?

**OR**

(b) A person invests a part of ₹ 15,000 in 12% stock at ₹ 150 and balance in 15% stock at ₹ 180. If his total dividend per annum is ₹ 1,240, how much does he invest in 12% stock ?

(ఎ) రవి, చంద్ర మరియు శేఖర్ అను ముగ్గురు భాగస్వాములు ఒక వ్యాపారము మొదలు పెట్టిరి. రవి పెట్టుబడికి మూడు రెట్లు, నాలుగు రెట్లు చంద్ర పెట్టుబడికి సమానము మరియు చంద్ర పెట్టుబడి శేఖర్ పెట్టుబడికి మూడు రెట్లు. సంవత్సరాంతమున మొత్తము లాభము ₹ 16,500 అయినప్పుడు అందులో రవి భాగమెంత ?

**లేదా**

(బి) ఒక వ్యక్తి ₹ 15,000 లలో కొంత భాగమును ₹ 150 చొప్పున 12% స్టాకులో మరియు మిగిలిన భాగమును ₹ 180 చొప్పున 15% స్టాకులో మదుపు చేసెను. అతని సంవత్సరాంత లాభాంశము ₹ 1,240 అయిన, అతడు 12% స్టాకులో ఎంత మదుపు చేసెను ?

2\. (a) The difference between compound interest and simple interest on a sum for 2 years at 12% per annum, when the interest is compounded annually, is ₹ 25. If the interest is compounded half-yearly, what would be the difference between the two types of interest ?

**OR**

(b) The difference between compound interest and simple interest accrued on an amount of ₹ 25,000 in 2 years is ₹ 640. What was the rate of interest per annum ?

(ఎ) సంవత్సరమునకు ఒకసారి వడ్డీ గుణించినపుడు, కొంత మొత్తము పై సంవత్సరానికి 12% వడ్డీ చొప్పున 2 సంవత్సరముల చక్రవడ్డీ మరియు బారువడ్డీల భేదము ₹ 25. వడ్డీని అర్ధ సంవత్సరమునకు ఒకసారి గుణించిన చక్రవడ్డీ మరియు బారువడ్డీల భేదమెంత ?

**లేదా**

(బి) ₹ 25,000 మీద 2 సంవత్సరములకు గుణించిన చక్రవడ్డీ మరియు బారువడ్డీల భేదము ₹ 640 అయిన, సంవత్సరమునకు వడ్డీరేటు ఎంత ?



www.sakshieducation.com

www.sakshieducation.com

3\. (a) An Engineering graduate applies for a job in two firms A and B. Probability of him being selected by firm B is 0·8 and rejected by firm A is 0·4. Probability of atleast one of his applications being rejected is 0·7. What is the probability that he is selected by one of the firms ?

**OR**

(b) Data on a magazine readers show that the proportion of male readers under age 40 is 0·45 and over age 40 is 0·25. If the proportion of readers under 40 years is 0·80, find the proportion of female readers under age 40 years.

(ఎ) ఒక పట్టభద్రుడైన ఇంజనీరు A మరియు B అను రెండు సంస్థలలో ఉద్యోగమునకు దరఖాస్తు చేసుకొనెను. అతను B సంస్థచే ఎంపిక చేయబడు సంభావ్యత 0·8 మరియు A సంస్థచే తిరస్కరింపబడు సంభావ్యత 0·4. అతని దరఖాస్తు కనీసము ఏదో ఒక సంస్థచే తిరస్కరింపబడు సంభావ్యత 0·7. ఆ ఇంజనీరు ఏదో ఒక సంస్థచే ఎంపిక చేయబడు సంభావ్యత ఎంత ?

**లేదా**

(బి) ఒక వారపత్రిక పాఠకులపై సేకరించిన సమాచారము ప్రకారము 40 సంవత్సరముల కన్నా తక్కువ వయసు గల పురుష పాఠకుల అనుపాతము 0·45 మరియు 40 సంవత్సరముల కన్నా ఎక్కువ వయసు గల పురుష పాఠకుల అనుపాతము 0·25. 40 సంవత్సరముల కన్నా తక్కువ వయసు గల పాఠకుల అనుపాతము 0·80 అయిన 40 సంవత్సరముల కన్నా తక్కువ వయసు గల స్త్రీ పాఠకుల అనుపాతము ఎంత ?

4\. (a) The Banker's discount on some amount for $1\frac{1}{2}$ years is ₹ 558 and the true discount on the same amount for 2 years is ₹ 600. What is the discount rate ?

**OR**

(b) Goods are brought for ₹ 500 and sold on the same day for ₹ 590 at a credit of 9 months and thus gaining 2·5%. What is the rate of interest per annum ?

(ఎ) కొంత మొత్తము పై $1\frac{1}{2}$ సంవత్సరానికి బ్యాంకర్ రాయితీ ₹ 558 మరియు అదే మొత్తముపై 2 సంవత్సరములకు అసలు రాయితీ ₹ 600 అయిన రాయితీ రేటు ఎంత ?

**లేదా**

(బి) వస్తువులను ₹ 500 లకు కొని అదే రోజున ₹ 590 కి అమ్మి ఆ మొత్తమును 9 నెలలకు అరువు ఇచ్చుట వలన 2·5% లాభము పొందెను. సంవత్సరమునకు వడ్డీ శాతమెంత ?



www.sakshieducation.com

www.sakshieducation.com

**5.** (a) A car owner buys petrol at ₹ 17·75 P, ₹ 18·50 P and ₹ 19·90 P per litre for three successive months. If the owner spends ₹ 11,000 each month for petrol, what is the average cost of petrol per litre ?

**OR**

(b) 12 years ago, the average age of a family of 4 members was 26 years. Two children were born with age difference of 3 years. The present average age of the family is the same. What is the present age of the first child ?.

(ఎ) ఒక కారు యజమాని వరుసగా మూడు నెలలు లీటరు పెట్రోలును ₹ 17·75 పై., ₹ 18·50 పై. మరియు ₹ 19·90 పై. లకు కొనెను. ఆ కారు యజమాని నెలకు ₹ 11,000 చొప్పున పెట్రోలు కొరకు ఖర్చు చేసినచో లీటరు పెట్రోలు సగటు ధర ఎంత ?

**లేదా**

(బి) 12 సంవత్సరాల క్రితము 4 సభ్యులు గల కుటుంబము యొక్క సగటు వయసు 26 సంవత్సరాలు. ఇద్దరు పిల్లలు మూడు సంవత్సరాల తేడాతో జన్మించిరి. ప్రస్తుతము ఆ కుటుంబ సభ్యుల సగటు వయసు కూడా ఆదే (26 సంవత్సరములే) మొదటి సంతానము యొక్క ప్రస్తుత వయసు ఎంత ?

## SECTION II
## భాగము II

**6.** (a)

| Result | Number of Students | | | |
|---|---|---|---|---|
| | Section A | Section B | Section C | Section D |
| Students failed in both exams | 38 | 33 | 27 | 37 |
| Students failed in half-yearly exams but passed in Annual exams | 24 | 22 | 18 | 23 |
| Students passed in half-yearly exams but failed in Annual exams | 16 | 27 | 19 | 25 |
| Students passed in both exams | 74 | 65 | 56 | 86 |

Answer the following questions based on the above table :

(i) How many students are there in the class ?

(ii) Which section has the maximum failure percentage in the half-yearly examinations ?

(iii) Which section has the maximum success percentage in the annual examinations ?



www.sakshieducation.com


www.sakshieducation.com

(iv) Which section has the maximum pass percentage in atleast one of the examinations ?

(v) If number of students passing the examinations is considered as criterion for comparison of difficulty level of the two examinations, which examination is more difficult ?

**OR**

(b) Production of three different flavours of a soft-drink by a company over six years (in lakh bottles) is represented by the following diagram :




Answer the following questions based on the above diagram information :

(i) For which year is the percentage of relative gain or fall maximum in the production of flavour X ?

(ii) For which flavour is production maximum in the given period of 6 years ?

(iii) Total production of flavour Y in 2001 and 2002 is what percentage of the total production of flavour Z in 1999 and 2000 ?

(iv) What is the difference between average production of flavour Y in 1999, 2000 and 2001 and average production of flavour X in 2002, 2003 and 2004 ?

(v) What is the percentage of decline in the production of flavour Z in 2004 when compared to 1999 ?



www.sakshieducation.com

www.sakshieducation.com

(ఎ)

| ఫలితము | విద్యార్థుల సంఖ్య | | | |
|---|---|---|---|---|
| | విభాగము A | విభాగము B | విభాగము C | విభాగము D |
| రెండు పరీక్షలలో తప్పినవారు | 38 | 33 | 27 | 37 |
| అర్థ సంవత్సర పరీక్షలో తప్పినవారు కాని సంవత్సరాంత పరీక్షలో ఉత్తీర్ణులైనవారు | 24 | 22 | 18 | 23 |
| అర్థ సంవత్సర పరీక్షలో ఉత్తీర్ణులైనారు కాని సంవత్సరాంత పరీక్షలో తప్పినవారు | 16 | 27 | 19 | 25 |
| రెండు పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు | 74 | 65 | 56 | 86 |

పై పట్టికలోని సమాచారము ఆధారముగా క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము :

(i) ఆ తరగతిలో ఎందరు విద్యార్థులు కలరు ?

(ii) అర్థ సంవత్సర పరీక్షలలో ఏ విభాగములో తప్పిన విద్యార్థుల అత్యధిక శాతము కలదు ?

(iii) సంవత్సరాంత పరీక్షలలో ఏ విభాగములో ఉత్తీర్ణులైన విద్యార్థుల అత్యధిక శాతము కలదు ?

(iv) కనీసము ఒక పరీక్షలోనైనా అత్యధిక ఉత్తీర్ణతా శాతము కలిగిన విభాగము ఏది ?

(v) రెండు పరీక్షల జటిలత్వమును పోల్చుటకు విద్యార్థుల ఉత్తీర్ణతా సంఖ్య ప్రమాణముగా తీసుకొన్నప్పుడు, ఏ పరీక్ష జటిలమైనది ?


లేదా



www.sakshieducation.com

www.sakshieducation.com

(బి) ఆరు సంవత్సరములలో ఒక సంస్థ యొక్క మూడు వేర్వేరు వాసనలు గల పానీయముల ఉత్పత్తి (లక్షల సీసాలలో) క్రింది పటములో చూపబడినది :




పై పటములోని వివరములు ఆధారముగా క్రింది ప్రశ్నలకు సమాధానములిమ్ము :

(i) X వాసన గల పానీయము యొక్క సాపేక్ష పెరుగుదల లేక తరుగుదల యొక్క శాతము ఏ సంవత్సరములో అధికముగా నున్నది ?

(ii) ఆరు సంవత్సరముల కాలములో ఏ వాసన గల పానీయము యొక్క ఉత్పత్తి అత్యధికము ?

(iii) 2001 మరియు 2002 సంవత్సరములలో Y వాసన గల పానీయము యొక్క మొత్తము ఉత్పత్తి Z వాసన గల పానీయము యొక్క 1999 మరియు 2000 సంవత్సరములలోని మొత్తము ఉత్పత్తిలో ఎంత శాతము ?

(iv) 1999, 2000 మరియు 2001 లలో Y వాసన గల పానీయము మరియు 2002, 2003 మరియు 2004 లలో X వాసన గల పానీయముల సగటు ఉత్పత్తి భేదమెంత ?


(v) Z వాసన గల పానీయము యొక్క 2004 వ సంవత్సర ఉత్పత్తిని 1999 వ సంవత్సరము ఉత్పత్తితో పోల్చిన, తరుగుదల శాతము ఎంత ?



www.sakshieducation.com

www.sakshieducation.com

**7.** (a) Distribution of area (in acres) under various crops is shown in the following pie diagram :




Answer the following questions based on the above pie diagram :

(i) Which combination of food crops contribute to 60% of the total area under food crops ?

(ii) If total area under Bajra was 1·5 million acres, then what was the area under wheat ?

(iii) If production of Rice is 6 times that of Barley, what is the ratio between the yield per acre of Rice and Barley ?

(iv) If total area goes up by 5% and area under Rice production goes up by 12%, then what will be the angle for Rice in the new pie-diagram ?


**OR**



www.sakshieducation.com

www.sakshieducation.com

(b) Ratio of Exports to Imports of two companies over 6 years (in ₹ crores) is given in the following figure.




Answer the following questions based on the above graph :

(i) In how many years were exports more than imports for Company A ?

(ii) For Company B, which year has the maximum difference between imports and exports ?

(iii) If exports of Company A in 2004 were ₹ 250 crores, what was the amount of imports that year ?

(iv) If the imports of Company A in 2003 increased by 40%, what would be the ratio of exports to the increased imports ?


(v) In 2001, exports of Company A were twice that of Company B. If imports of Company A during that year were ₹ 200 crores, what was the approximate amount of imports of Company B during that year ?



www.sakshieducation.com

www.sakshieducation.com

(ఎ) వివిధ పంటల క్రింద సాగగుచున్న భూమి (ఎకరములలో) విభజన క్రింద "పై" (pie) పటము ద్వారా చూపబడినది :




పై పటము ఆధారముగా క్రింది ప్రశ్నలకు సమాధానమిమ్ము :

(i) ఏ ఏ ఆహార పంటలు కలిసి మొత్తము సాగగుచున్న ఆహార పంటల భూమిలో 60% భూమిలో సాగగుచున్నవి ?

(ii) సజ్జలు సాగగుచున్న భూవిస్తీర్ణము 1·5 మిలియన్ ఎకరములైన, గోధుమ పంట సాగగు భూవిస్తీర్ణము ఎంత ?

(iii) వరి ఉత్పత్తి బార్లీ ఉత్పత్తి కంటే 6 రెట్లు ఎక్కువైనపుడు, ఎకరాకు వరి, బార్లీ ఉత్పత్తుల నిష్పత్తి ఎంత ?

(iv) మొత్తము సాగు భూమి 5% మరియు వరిసాగు భూమి 12% పెరిగినపుడు, నూతన "పై (pie)" పటములో వరి సాగుభూమిని సూచించు కోణమెంత ?

లేదా



www.sakshieducation.com

www.sakshieducation.com

(బి) ఆరు సంవత్సరములలో రెండు సంస్థల ఎగుమతుల దిగుమతులకు నిష్పత్తి (₹ కోట్లలో) క్రింది పటములో ఇవ్వబడినది :




పై పటము ఆధారముగా క్రింది ప్రశ్నలకు సమాధానమిమ్ము :

(i) సంస్థ A కి ఎన్ని సంవత్సరములలో ఎగుమతులు దిగుమతుల కన్నా ఎక్కువ ?

(ii) సంస్థ B కి ఏ సంవత్సరములో దిగుమతులు మరియు ఎగుమతుల మధ్య భేదము గరిష్ఠము ?

(iii) 2004 లో సంస్థ A యొక్క ఎగుమతులు ₹ 250 కోట్లు అయిన ఆ సంవత్సరములో ఆ సంస్థ యొక్క దిగుమతుల విలువ ఎంత ?

(iv) 2003 వ సంవత్సరములో సంస్థ A యొక్క దిగుమతులు 40% పెరిగినపుడు, ఆ సంస్థ పెరిగిన దిగుమతులకు ఎగుమతుల నిష్పతి ఎంత ?

(v) 2001 లో సంస్థ A ఎగుమతులు సంస్థ B ఎగుమతులకు రెట్టింపు. ఆ సంవత్సరము సంస్థ A యొక్క దిగుమతులు ₹ 200 కోట్లు అయినపుడు, ఆ సంవత్సరము సంస్థ B యొక్క దిగుమతులు సుమారు (అప్రాక్సిమేట్ అమౌంట్) ఎంత ?



www.sakshieducation.com

www.sakshieducation.com

8. (a) Each of the following sequences follows a definite pattern. Fill in the blanks to complete the sequence without breaking the pattern.


(i) 1, 6, 13, 22, 33, _______

(ii) W, V, T, S, Q, P, N, M, _______, _______

(iii) OTE, PUF, QVG, RWH, _______

(iv) If '+' means '÷', '–' means '×', '÷' means '–' and '×' means '+' then $8 + 6 \div 4 - 7 \times 3 =$ _______

(v)




**OR**

(b) (i) In a certain code, SIKKIM is written as RHJJHL. How is TRAINING written in that code ?

(ii) If GIVE is coded as 5137 and BAT is coded as 924, how is GATE coded ?

(iii) In a certain language, if 943 is coded as BED and 12448 is coded as SWEET, how is 492411 coded in that language ?

(iv) If "book" is called "watch", "watch" is called "bag", "bag" is called "dictionary" and "dictionary" is called "window", what is used to carry books ?

(v) Give mirror image of the word "MONDAY".

(ఎ) క్రింద ఇవ్వబడిన ప్రతి శ్రేణికి ఒక ఖచ్చితమైన క్రమము కలదు. ఆ క్రమము తప్పకుండా ఖాళీలను పూరింపుము.


(i) 1, 6, 13, 22, 33, _______

(ii) W, V, T, S, Q, P, N, M, _______, _______

(iii) OTE, PUF, QVG, RWH, _______

(iv) '+' అనగా '÷', '–' అనగా '×', '÷' అనగా '–' మరియు '×' అనగా '+' అయినప్పుడు $8 + 6 \div 4 - 7 \times 3 =$ _______

(v)




లేదా



www.sakshieducation.com

www.sakshieducation.com

(బి) (i) ఒక సాంకేతిక భాషలో SIKKIM అను పదమును RHJJHL అని వ్రాసిన, TRAINING అను పదమును ఎట్లు వ్రాయవలెను ?

(ii) GIVE అను పదమును 5137 అని మరియు BAT అను పదమును 924 అని కోడ్ చేసినపుడు, GATE అను పదమును ఏ విధముగా కోడ్ చెయ్యవలెను ?

(iii) ఒక సాంకేతిక భాషలో 943 ను BED అని, 12448 ను SWEET అని కోడ్ చేసినపుడు 492411 ని ఏ విధముగా కోడ్ చెయ్యవలెను ?

(iv) "పుస్తకము" ను "గడియారము" అని, "గడియారము" ను "సంచి" అని, "సంచి"ని "నిఘంటువు" అని, "నిఘంటువు" ను "కిటికి" అని పిలిచినపుడు పుస్తకమును తీసుకొని పోవుటకు దేనిని ఉపయోగింతురు ?

(v) "MONDAY" అను పదమునకు అద్దములోని ప్రతిబింబమును వ్రాయుము.

9. (a) Each of the following sequences has a definite pattern. Fill in the blanks without breaking the sequence.


(i) 2, 5, 9, ________, 20, 27

(ii) Z, U, Q, ________, L

(iii) If A + B > C + D, B + E = 2C and C + D > B + E, then A + B > ________

(iv) If 'L' denotes '×', 'M' denotes '÷', 'P' denotes '+' and 'Q' denotes '–', then 16 P 24 M 8 Q 6 M 2 L 3 = ________


(v)




**OR**

(b) (i) In a language 'NATURE' is coded as 'MASUQE'. Then how is the word 'FAMINE' coded ?

(ii) In a code language '123' means 'hot filtered coffee', '316' means 'very hot day' and '689' means 'day and night', then what digit stands for 'very' ?

(iii) Give water image of .

(iv) If 'orange' is called 'butter', 'butter' is called 'soap', 'soap' is called 'ink', 'ink' is called 'honey' and 'honey' is called 'orange', then what is used for 'washing clothes' ?

(v) If 'SHARP' is coded as '58034' and 'PUSH' is coded as '4658', then what is the code of 'RUSH' ?



www.sakshieducation.com

www.sakshieducation.com

(ఎ) క్రింద ఇవ్వబడిన ప్రతి శ్రేణికి ఒక ఖచ్చితమైన క్రమము గలదు. ఆ క్రమము తప్పకుండా ఖాళీలను పూరింపుము.


(i) 2, 5, 9, ______, 20, 27

(ii) Z, U, Q, ______, L

(iii) A + B > C + D, B + E = 2C మరియు C + D > B + E, అయినచో A + B > ______

(iv) 'L' అక్షరము '×' ను, 'M' అక్షరము '÷' ను, 'P' అక్షరము '+' ను మరియు 'Q' అక్షరము '–' ను సూచించినపుడు 16 P 24 M 8 Q 6 M 2 L 3 = ______

(v)




లేదా

(బి) (i) ఒక భాషలో 'NATURE' అను పదమును 'MASUQE' అని కోడ్ చేసినపుడు 'FAMINE' అను పదము యొక్క కోడ్ ఏమిటి ?

(ii) ఒక సాంకేతిక భాషలో '123' అనగా 'హాట్ ఫిల్టర్డ్ కాఫీ' అని, '316' అనగా 'వెరీ హాట్ డే' అని మరియు '689' అనగా 'డే అండ్ నైట్' అయినపుడు 'వెరీ' అనే పదమును సూచించు అంకె ఏది ?

(iii)  ఈ బొమ్మకు నీటిలో ప్రతిబింబమును వ్రాయుము.

(iv) 'కమలాఫలము' ను 'వెన్న' అని, 'వెన్న' ను 'సబ్బు' అని, 'సబ్బు' ను 'సిరా' అని, 'సిరా' ను 'తేనె' అని మరియు 'తేనె' ను 'కమలాఫలము' అని, పిలిచినపుడు బట్టలు 'ఉతుకుటకు' దేనిని వాడెదరు ?

(v) 'SHARP' అను పదమును '58034' గాను, 'PUSH' అను పదము ను '4658' గాను కోడ్ చేసినపుడు 'RUSH' యొక్క కోడ్ ఏమి ?



www.sakshieducation.com

www.sakshieducation.com

10. (a) The following information was provided by an investigator who interviewed 1,000 students. 811 read Hindustan Times, 752 read Statesman and 418 read Times of India. 570 read Hindustan Times and Statesman, 356 read Hindustan Times and Times of India, 348 read Statesman and Times of India and 297 read all three papers. Is there any inconsistency in the above information ?

**OR**

(b) 1,000 persons in a European country were interviewed by an investigator to find nationality of the music they liked. The following results were obtained. 570 liked English music, 650 liked French music, 480 liked German music. 440 liked English and French music, 360 liked French and German music, 240 liked English and German music and 125 liked all the three nations' music. Is the information consistent ?

(ఎ) 1,000 మంది విద్యార్థులపై పరిశోధన చేసిన ఒక పరిశోధకుడు క్రింది సమాచారమునిచ్చెను. 811 మంది హిందుస్తాన్ టైమ్స్ పత్రిక చదివెదరు, 752 మంది స్టేట్స్‌మన్ పత్రిక చదివెదరు మరియు 418 మంది టైమ్స్ ఆఫ్ ఇండియా చదివెదరు. 570 మంది హిందుస్తాన్ టైమ్స్ మరియు స్టేట్స్‌మన్ చదివెదరు, 356 మంది హిందుస్తాన్ టైమ్స్ మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా చదివెదరు, 348 మంది స్టేట్స్‌మన్ మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా చదివెదరు మరియు 297 మంది మూడు పత్రికలూ చదివెదరు. ఈ సమాచారములో ఏమైనా అసంబద్ధత కలదా ?

**లేదా**

(బి) ఒక పరిశోధకుడు యూరప్‌లోని ఒక దేశములో 1,000 మంది వ్యక్తులను వారి దేశ సంగీత ప్రీతి గురించి విచారించి ఈ క్రింది సమాచారము సేకరింపబడినది. 570 మంది ఇంగ్లీషు సంగీతమును, 650 మంది ఫ్రెంచ్ సంగీతమును, 480 మంది జర్మన్ సంగీతమును ఇష్టపడిరి. 440 మంది ఇంగ్లీషు మరియు ఫ్రెంచ్ సంగీతమును, 360 మంది ఫ్రెంచ్ మరియు జర్మన్ సంగీతమును, 240 మంది ఇంగ్లీషు మరియు జర్మన్ సంగీతమును మరియు 125 మంది మూడు దేశముల సంగీతమును ఇష్టపడిరి. ఈ సమాచారము సంబద్ధత కలిగినదా ?



www.sakshieducation.com

www.sakshieducation.com

## SECTION III

$(4 \times 12\frac{1}{2} = 50$ *marks*

## భాగము III

*Read the passages and answer the **five** questions on each passage.*

**11.** India has made an impressive progress in narrowing gender and social gaps in primary education. Progressive policy, sustained public financing and civil society's determination have contributed to the improvement. But the persistent achievement gaps in secondary education between boys and girls and across subgroups underscore the need to reassess educational policies affecting under-represented groups. The implications for policy are clear. First, India must complete the task of bringing primary education to all. With only 7 percent of children now out of school, the government must deal with the most marginalised and hard to reach. Targeted demand-side interventions addressing the needs of each subgroup are needed to bring all children into the school system and keep them there. Second, India must raise student achievement in primary schools. Without a solid formation, girls and other marginalised groups cannot compete at the next level, and they lose out in the labour market. Early childhood interventions can improve school readiness, compensatory education and language instruction for students whose first language is not that used in school. More and better teacher education and in-service training are essential to address girls' learning needs. Third, to achieve gender and social parity in secondary education, India must improve its public schools. Because parents are reluctant to pay to send their daughters to private schools, improving government schools will give girls from poor or disadvantaged backgrounds a better chance to succeed. Although using vouchers and stipends is an option where the supply of private schools is sufficient, this alternative is unrealistic in remote, rural areas. Government schools remain the provider of last resort for marginalised groups.

***Questions :***

(a) Suggest policy changes for reducing gender and social gaps in education.

(b) Give two important suggestions to provide primary education to all.

(c) In what way will the teacher training improve the quality in education ?

(d) What are the reasons for parents not preferring their girl-children being sent to private schools ?

(e) Which one do you prefer, improving the conditions in government schools or giving stipend to students to encourage them to go to private schools ? Why ?



www.sakshieducation.com

www.sakshieducation.com

*దిగువ సంక్షిప్త వ్యాసాలను (passages) చదవి, వాటి దిగువన ఇచ్చిన ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.*

భారత దేశం ప్రాథమిక విద్య వ్యాప్తిలో స్త్రీ-పురుష వ్యత్యాసాలు, సామాజిక వ్యత్యాసాలు తగ్గించడంలో గణనీయమైన ప్రగతి సాధించింది. ప్రగతిశీల విధానాలు, సరైన ప్రభుత్వ సతత పెట్టుబడులు మరియు పౌర సమాజ నిర్ధారణ అభివృద్ధికి తోడ్పడినాయి. కాగా మాధ్యమిక విద్యలో బాలబాలికల మరియు ఉపసమూహాల నిరంతర పురోగతిలోని వ్యత్యాసాన్ని గమనించినట్లయితే, ప్రాతినిధ్యం లేని వర్గాలను ప్రభావితం చేయుటకై మన విద్యావిధానాన్ని పునః పరిశీలించవలసిన ఆవశ్యకత స్పష్టమవుతుంది. విధానాలనుండి ఆశించే ప్రభావాలు స్పష్టంగా ఉన్నాయి. మొట్టమొదట, ప్రాథమిక విద్య దేశంలో అందరికీ అందుబాటులోకి తేవాలి. ప్రస్తుతము ఏడు శాతము పిల్లలకు మాత్రమే విద్య అందుబాటులో లేదు. కావున ప్రభుత్వము బాగా వెనుకబడిన మరియు విద్యకు అందుబాటులోనికి రాని వర్గాలపై దృష్టి సారించాలి. ప్రతి ఒక్క సముదాయ ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని, బాలబాలికలందరినీ విద్యావిధానము లోనికి తీసుకువచ్చి దానిలో ఉండేలా చేయాలి. రెండవది భారత దేశములో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి ఉత్తీర్ణతా సాధనను పెంచాలి. గట్టి పునాది లేకుంటే బాలికలు మరియు వెనుకబడిన వర్గాల పిల్లలు తదుపరి స్థాయిలో స్పర్థించలేరు మరియు వారు శ్రామిక మార్కెట్టులో నష్టపోతారు. బాల్యం తొలిదశలోనే ప్రమేయ కార్యక్రమాలు చేపట్టడంవల్ల విద్యార్థులు బడికి సన్నద్ధులవటమే కాక పరిహారాత్మక (compensatory) విద్య మరియు భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు తోడ్పడును. ముఖ్యంగా పిల్లల వాడుక భాష, బడిలో ఉపయోగించు ప్రాథమిక భాషలో ఉన్న వ్యత్యాసాన్ని ఈ ప్రమేయం వల్ల పూరించవచ్చును. బాలికల విద్యావసరాలకుగాను ఉపాధ్యాయులకు మెరుగైన ప్రత్యేక శిక్షణ అవసరం. మూడవది, మాధ్యమిక విద్యలో లింగ, సామాజిక సమానత పెంపొందించుటకు భారత దేశం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలి. ఎందుకనగా తల్లిదండ్రులు తమ కుమారైల కొరకు డబ్బు ఖర్చుపెట్టి ప్రైవేటు (ప్రభుత్వేతర) బడులకు పంపుటకు విముఖతను చూపుతున్నందున పేద మరియు బడుగు వర్గాల బాలికలకు విద్యావకాశాలు కలిగించి సశక్తుల్ని చేయుటకు ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచాల్సిన అవసరము ఉంది. పేద విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చదవడానికి వోచర్లు, ఉపకార వేతనాలు చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ, ఈ ప్రత్యామ్నాయం గ్రామీణ, దూర ప్రాంతాలలో అమలు అవాస్తవికం అవుతుంది. వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ పాఠశాలలే విద్యను అందించే చివరి అవకాశంగా ఉన్నాయి.



www.sakshieducation.com

www.sakshieducation.com

ప్రశ్నలు :

(ఎ) స్త్రీ-పురుష, సామాజిక వ్యత్యాసాలు తగ్గించడానికి విద్యలో తగిన విధాన మార్పులను సూచించుము.

(బి) అందరికీ ప్రాథమిక విద్యను అందించడానికి రెండు ముఖ్య సూచనలను పేర్కొనుము.

(సి) విద్యలో గుణాత్మక మెరుగుదలను సాధించడానికి ఉపాధ్యాయ శిక్షణ ఎలా దోహదపడుతుంది ?

(డి) తల్లిదండ్రులు, అమ్మాయిలను ప్రైవేటు పాఠశాలలకు పంపడంలో ప్రాధాన్యత ఇవ్వకపోవడానికి కారణాలేమిటి ?

(ఇ) ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచడం లేదా విద్యార్థులకు స్టైఫండ్ (ఉపకార వేతనాలు) ఇచ్చి ప్రైవేటు పాఠశాలలో చేరునట్లు ప్రోత్సహించడంలో మీరు దేనికి ప్రాధాన్యతనిస్తారు ? ఎందుకు ?

12. The Indian Government, committed for the upliftment of the poor and weaker sections of the population, has been implementing development programmes since independence. Swarnjayanti Gram Swarozgar Yojana (1999) aimed at helping poor rural families cross the poverty line by assisting them to take up income generating economic activities through a mix of bank credit and subsidy. A few other initiatives include the introduction of National Food Security Bill in the Parliament, Indexing wage rates under the Mahatma Gandhi National Rural Employment Guarantee Act to consumer price indices for agricultural labour, introducing pre-metric scholarships for students belonging to Scheduled castes and tribes and expanding the scope of Rashtriya Swasthya Bima Yojana — state health insurance scheme.

Swarna Jayanti Shahari Rozgar Yojana (1997) intends to provide gainful employment to the urban unemployed and underemployed by encouraging the setting up of ventures of wage employment. The Government of India has implemented a scheme under Jawaharlal Nehru National Urban Renewal Mission (JNNURM) in 63 cities having population of more than 10 lakhs focusing on the integrated development of mega infrastructure and services for the socio-economic growth of the country. It is agreed to ensure public-private partnership under JNNURM in Solid Waste Management sector, followed by Sewerage and Water Supply and Urban Transport. Integrated Development of Small and Medium Towns scheme has been subsumed in the new scheme of Urban Infrastructure Development Scheme for Small and Medium Towns since 2005 – 06. No allocations are being provided now under the Scheme and the residual work is being attended.



www.sakshieducation.com

www.sakshieducation.com

While the action plan for controlling black money is expected to send out a positive signal on corruption, announcing transfer of cash subsidies to the poor is expected to do the same on delivery of public services. Subsidies provided through the budget on refined petroleum products [e.g. kerosene and liquefied petroleum gas] have often been criticized for their inability to reach the targeted beneficiaries. But providing direct cash subsidy to the poor for availing these commodities will serve two purposes. First, only the poor will benefit from the facility as intermediaries will be removed. Second, the subsidy bill in the budget will be reduced leading to a reduction in revenue and fiscal deficits of the Government. The effectiveness of the system will depend upon accurate identification of people below the poverty line. This is not easy in a huge country like India. The Government's long-term plan may be to identify the targeted people for subsidies.

***Questions :***

(a) How do you consider income generating programme as a development programme ?

(b) Distinguish between the nature and type of Swarnjayanti Gram Swarozgar Yojana and Swarna Jayanti Shahari Rozgar Yojana.

(c) Can the public and private participation ensure integrated development of mega infrastructure and services in urban areas ?

(d) Does the provision of direct cash subsidy to the poor ensure their availing kerosene and liquid petroleum gas ?

(e) Suggest suitable measures for the accurate identification of people below the poverty line in India.

పేద మరియు బలహీన వర్గాల జనాభా అభ్యున్నతికి కట్టుబడియున్న భారత ప్రభుత్వము స్వాతంత్ర్యము వచ్చినప్పటి నుండి అనేక అభివృద్ధి పథకాలను అమలు చేయుచున్నది. స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన (1999) గ్రామీణ పేద కుటుంబాలవారు పేదరిక రేఖను అధిగమించుటకు ఆదాయాన్ని సమకూర్చు ఆర్థిక కార్యకలాపాలు చేపట్టుటకు బ్యాంకు పరపతి మరియు సబ్సిడీల ద్వారా సహాయముచేయుటే లక్ష్యంగా కలిగియున్నది. మరికొన్ని ఇలాంటి ఇతర ప్రయత్నాలు - జాతీయ ఆహార భద్రత బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టుట, మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం క్రింద వినియోగదారుని ధరల సూచీకనుగుణంగా వ్యవసాయ కార్మికుల వేతనాలు సూచించుట, షెడ్యూల్డు కులాలు మరియు తెగల విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాలు ప్రవేశ పెట్టుట మరియు రాష్ట్ర ఆరోగ్య భీమా పథకమైన రాష్ట్రీయ స్వాస్థ్య భీమా యోజన పథకాన్ని విస్తరించుట.



www.sakshieducation.com

www.sakshieducation.com

స్వర్ణజయంతి షహరి రోజ్‌గార్ యోజన (1997) పట్టణ ప్రాంతాల నిరుద్యోగులు మరియు అల్ప ఉద్యోగులు వేతన ఉపాధి పనులను చేపట్టి ప్రయోజనకరమైన ఉపాధి పొందుటకు ప్రోత్సాహాన్నిచ్చుట లక్ష్యంగా కలిగియున్నది. దేశసామాజిక మరియు ఆర్థికాభివృద్ధి కొరకు 10 లక్షల కంటే ఎక్కువ జనాభా కలిగిన 63 నగరాలలో భారీ అవస్థాపన సౌకర్యాలు మరియు సేవల సమగ్రాభివృద్ధికై భారత ప్రభుత్వము జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ రెన్యూవల్ మిషన్ (JNNURM) పథకాన్ని అమలు చేస్తున్నది. ఈ పథకం (JNNURM) క్రింద ప్రభుత్వ మరియు ప్రైవేటు భాగస్వామ్యముతో వ్యర్థ పదార్థాల యాజమాన్య రంగం, మురుగు నీరు, నీటి సరఫరా మరియు పట్టణ రవాణా పనులు నిర్వహించుటకు అంగీకారమైనది. చిన్న మరియు మధ్యతరహా పట్టణాల సమగ్రాభివృద్ధి పథకాన్ని 2005 – 06 లో చిన్న మరియు మధ్యతరహా పట్టణాల కొరకు నూతన పథకమైన పట్టణ అవస్థాపన అభివృద్ధి పథకం విలీనం చేయబడింది. ఈ పథకానికి ఇప్పుడు నిధులు కేటాయించబడుటలేదు మరియు మిగిలిపోయిన పనులను చేస్తున్నారు.

నల్ల ధన నియంత్రణ కొరకు యాక్షన్ ప్లాన్ (కార్యాచరణ వ్యూహం) అమలు లంచాలను సూచించినట్లు, పేదవారికి ప్రజాసేవలు అందించుటలో నగదు సబ్సిడీల బదిలీ ప్రకటన కూడ అలాంటిదే సూచించునని ఊహించవచ్చు. కిరోసిన్ మరియు ద్రవీకరింపబడిన పెట్రోలియం గ్యాస్ వంటి మెరుగుపర్చబడిన పెట్రోలియం ఉత్పత్తులపై బడ్జెట్ ద్వారా కల్పించు సబ్సిడీ లక్ష్యము నిర్దేశిత లబ్ధిదారులకు చేరవేయుటలో విఫలమైనదని విమర్శకలదు. అయితే పేదవారు ఈ ఉత్పత్తులను పొందుటకు అందించు ప్రత్యక్ష నగదు సబ్సిడీ రెండు విధాలుగా ఉపయోగపడుచున్నది. ఒకటి-మధ్యవర్తులు తొలిగించబడతారు కాబట్టి పేదలు మాత్రమే ఈ ప్రయోజనాన్ని పొందుతారు. రెండు-బడ్జెట్‌లో సబ్సిడీ మొత్తాన్ని తగ్గించవచ్చు తద్వారా ప్రభుత్వ రాబడి మరియు కోశలోటును కూడా తగ్గించవచ్చు. ఈ పద్ధతి ప్రభావము పేదరిక రేఖకు దిగువనున్న ప్రజలను ఖచ్చితంగా గుర్తించుటపై ఆధారపడి ఉంటుంది. భారత దేశంలాంటి పెద్ద దేశంలో ఇది సులభమైన పని కాదు. సబ్సిడీల కొరకు లక్ష్య నిర్దేశిత ప్రజలను గుర్తించుట ప్రభుత్వ దీర్ఘకాల ప్రణాళిక కావచ్చును.

ప్రశ్నలు :

(ఎ) ఆదాయాన్ని సమకూర్చే పథకాన్ని అభివృద్ధి పథకముగా నీవు ఎట్లు భావించగలవు ?

(బి) స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన మరియు స్వర్ణజయంతి షహరి రోజ్‌గార్ యోజనల స్వాభావిక మరియు రకాలను విభేదీకరించుము.

(సి) ప్రభుత్వ మరియు ప్రైవేటు భాగస్వామ్యము పట్టణ ప్రాంతాలలో భారీ అవస్థాపన మరియు సేవల సమగ్రాభివృద్ధిని సాధించగలదా ?

(డి) పేదలకు అందించు ప్రత్యక్ష నగదు సబ్సిడీ కిరోసిన్ మరియు ద్రవీకరింపబడిన పెట్రోలియం గ్యాస్ పొందుటకు సహాయపడునా ?

(ఇ) భారత దేశంలో పేదరిక రేఖకు దిగువనున్న వారిని ఖచ్చితంగా గుర్తించుటకు తగిన చర్యలను సూచించుము.



www.sakshieducation.com

www.sakshieducation.com

13. Human trafficking in India, whereby children are traded for criminal acts, points to organised trafficking gangs. Children are not only used as slaves, but are also being used as modern day criminals to inflict violence on others, for theft and robbery — an issue that has not often drawn public attention as of yet.

According to the National Crime Record Bureau, 32,681 juveniles are arrested by the police every year in India on charges of murder, rape, dacoity, robbery, burglary, theft, hurt and other crimes. Six percent of them are girls. Poverty and illiteracy were the two main causative factors behind this. In all, 27 percent of the arrested juveniles were illiterate, 37 percent under primary, 72 percent from the BPL families, 6·8 percent from the middle income group and 0·2 percent from the high income group. The ill-effects of juvenile delinquency can be mitigated if the fundamental principles for the administration of juvenile justice are put into practice.

The amended Juvenile Justice (Care and Protection) Act empowers the Juvenile Justice Boards (JJBs) to take cognizance of acts of cruelty against children. Yet, neither the Police nor the Boards have bothered to look into the involvement of organised groups or non-organised individuals. It is essential for the authorities to prepare Social Investigation Reports (SIRs) and Social Background Reports (SBRs) of children involved in such cases to assess the quantum of child abuse. In cases wherein SIRs and SBRs confirm the role of adults, it is imperative for the JJBs to act against such adults so that no child is exploited for his/her vulnerability and then be punished for it in the future.

Hence, it can be concluded that trafficking in human beings especially children is a form of modern day slavery and requires a holistic, multi-sectoral approach to address the complex dimension of the problem. It is a problem that violates the rights and dignity of the victims and therefore requires, essentially, a child's rights perspective while working on its eradication. In the fight against trafficking, government organisations, non-government organisations, civil society and international bodies; all have to play an important role. Law cannot be the only instrument to take care of all problems.

***Questions :***

(a) What are the reasons for child trafficking in India ?

(b) What are the charges under which police are arresting children ?

(c) What solutions do you suggest to improve the economic condition of poor parents ?

(d) What is the role of the government to address the problem of juvenile delinquency ?

(e) What role can civil society play to prevent child trafficking ?



www.sakshieducation.com

www.sakshieducation.com

మన దేశంలో మనుషుల అక్రమ రవాణాలో భాగంగా జరుగుతున్న బాలల నేరపూరిత అక్రమ వ్యాపారం, ఒక వ్యవస్థీకృతమైన గ్యాంగు వ్యాపారాన్ని తలపిస్తున్నది. పిల్లలను బానిసలుగా ఉపయోగించటమేకాక వారిచే వివిధ రకాల నేరాలు, అసాంఘిక కార్యక్రమాలు, దొంగతనము మరియు దోపిడీలకు ప్రేరేపించి వారిని నేరస్థులుగా మారుస్తున్నారు. అయినప్పటికీ, ఈ సమస్యపై సమాజం పూర్తిగా దృష్టి సారించడం లేదు.

జాతీయ నేరసమాచార సంస్థ నివేదికల ప్రకారం, మన దేశంలో ప్రతి సంవత్సరం పలు హత్యలు, బలాత్కారం, దోపిడి, దొంగతనము వంటి ఇతర నేరారోపణలపై సుమారు 32,681 బాలలను పోలీసులు అరెస్టు చేస్తున్నారు. వీరిలో బాలికలు ఆరు శాతం. ఈ సమస్యకు పేదరికం మరియు నిరక్షరాస్యత రెండు ప్రధాన కారణాలు. మొత్తం మీద అరెస్టయిన బాలలలో 27 శాతం నిరక్షరాస్యులు కాగా, 37 శాతం ప్రాథమిక స్థాయి, 72 శాతం దారిద్ర్య రేఖకు దిగువకు చెందిన కుటుంబాలవారు, 6·8 శాతం మధ్య ఆదాయ కుటుంబాలకు చెందినవారు కాగా 0·2 శాతం బాలలు ఆర్థికంగా ఉన్నత కుటుంబాలకు చెందినవారు. బాలనేర ప్రవృత్తి వల్ల కలుగు చెడు ప్రభావాలు బాలనేర న్యాయ చట్ట మౌలిక సూత్రాలను ఆచరణలోకి తీసుకురావడముతో తగ్గించవచ్చు.

సవరించిన బాలనేరస్తుల (కేర్ అండ్ ప్రొటెక్షన్) చట్టం ప్రకారం జువెనైల్ జస్టిస్ బోర్డులు - జె.జె.బి. (**Juvenile Justice Boards – JJBs**), పిల్లలపై జరిగే అమానుషాలను పరిగణలోకి తీసుకోవచ్చును. అయినను ఇటు పోలీసులుగానీ అటు బోర్డులు (**Boards**) కానీ వ్యవస్థీకృత నేర సమూహాలను, స్వతంత్ర నేరస్తులను అదుపు చేయడంలో విఫలం అయినాయి. బాలల అక్రమ వినియోగాన్ని అంచనావేయుటకు అధికారులు ఇటువంటి అసాంఘిక నేర కార్యకలాపాలకు పాల్పడే పిల్లలపై సామాజిక పరిశోధన నివేదిక (ఎస్.ఐ.ఆర్.) మరియు సామాజిక నేపథ్య నివేదికలు (ఎస్.బి.ఆర్.) తయారు చేయడం అవసరం. ఈ నివేదికలలో బాలనేరస్తుల నేపథ్యంలో ఎవరైనా వయోజనుల ప్రభావం లేదా ప్రమేయం ఉన్నట్లు తేలితే జె.జె.బి. లు ఆ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని వారిని శిక్షించడం వలన భవిష్యత్తులో బాలలు ఇటువంటి ప్రభావాలకు లొంగకుండా కాపాడవచ్చును.

అందువలన, మనుషుల అక్రమ రవాణా, అందులో ముఖ్యంగా బాలల అక్రమ రవాణా ఆధునిక బానిసత్వంగా పరిగణించి, దాని నివారణకై పూర్తిస్థాయిలో విభిన్న కోణాలనుండి పరిష్కార మార్గాలను ప్రవేశపెట్టాలి. ఈ సమస్య కేవలం హక్కుల ఉల్లంఘనేకాక బాధితుల ఆత్మగౌరవానికి సైతం దెబ్బతీస్తుంది. కావున ఈ సమస్య నివారణకై బాలల హక్కుల దృక్పథం కూడా అవసరం. బాలల అక్రమ రవాణా సమస్య నివారణకు ప్రభుత్వ యంత్రాంగంతోపాటు, ప్రభుత్వేతర సంస్థలు, పౌర సమాజం మరియు అంతర్జాతీయ సంస్థలు కూడా కీలక పాత్ర పోషించాలి. చట్టం మాత్రమే అన్ని సమస్యలకు పరిష్కార మార్గం కాదు.



www.sakshieducation.com

www.sakshieducation.com

ప్రశ్నలు :

(ఎ) ఇండియాలో బాలల అక్రమ రవాణా జరుగుటకు కారణాలేమిటి ?

(బి) ఏ విధమైన నేరారోపణలతో పోలీసులు బాలలను అరెస్టు చేస్తున్నారు ?

(సి) పేద తల్లి దండ్రుల ఆర్థిక పరిస్థితి మెరుగు పరుచుటకు మీరు సూచించే పరిష్కార మార్గాలేమిటి ?

(డి) బాల నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ పాత్ర ఏమిటి ?

(ఇ) బాలల అక్రమ రవాణా అరికట్టడంలో పౌర సమాజం ఎలాంటి పాత్రను పోషించగలదు ?

14. The relevance and usefulness of content to meet the local needs of people are very important in making a creative use of technology for achieving the developmental goals. There are several projects in India that focus on a pro-poor approach in service delivery. One of the initiatives is given below :

**Housing for the Poor** : India has an ambitious programme to help poor households in acquiring a low cost house. There are schemes involving large subsidies to construct these houses for the poor. Considering the very large number of beneficiaries in these schemes, there always exist some possibilities of wrong targeting and misuse of subsidy. A web-enabled system gives project management and MIS support to the executing body in the government, and also enables equal access to citizens, beneficiaries and civil society in obtaining information. This system can be used to get up-to-date information about a beneficiary, stage of construction of a house, details about the money released as subsidy, materials supplied by the executing agency, and relevant photographs that can be easily uploaded. This governance initiative results in a high degree of transparency and accountability of government functionaries towards the poor.

***Questions :***

(a) What according to you is *governance* and *good governance* ?

(b) List out some of the other schemes in which technology can be used in India.

(c) What is the role of technology in governance ?

(d) Advice the government in developing mechanisms for better citizen service delivery using technology.

(e) "It is said that technology replaces human resources thus leading to the wastage of abundant resource in the Indian context." Comment on this statement and suggest remedies for the same.



www.sakshieducation.com

www.sakshieducation.com

విషయ ప్రక్రియలోని ఆవశ్యకత, అనుగుణ్యత స్థానిక అవసరాలను తీర్చడంలో సాంకేతిక పరిజ్ఞానం వాడకం దేశ ప్రగతి పథంలో ఒక ముఖ్యాంశం. పేదరిక నిర్మూలన సమర్థక దృష్టితో సేవలను అందించుటకు భారత దేశంలో ఎన్నో పథకాలు వాడుకలో ఉన్నవి. అట్టి వాటిలో ఒకటి దిగువ ఇవ్వబడినది.

పేదలకు గృహవసతి : భారత దేశం పేదవారికి తక్కువ ధరలో ఇళ్ళ నిర్మాణానికి తోడ్పడాలని ఒక విస్తృత స్థాయి కార్యాచరణను చేపట్టినది. ఈ పథకంలో ప్రభుత్వం సబ్సిడీలను అందజేసింది. ఇటువంటి పథకాలలో పెద్ద మొత్తంలో లబ్ధిదారులు ఉండుటవలన, అనుకోని నియమ నిబంధనల ఉల్లంఘన, సబ్సిడీ మార్పిడి ఏర్పడే అవకాశం కలదు. పేదలకు గృహవసతి: తక్కువ ధర ఇళ్ళు పొందటానికి భారత దేశములో పేదవారికి సహాయార్థము మహత్వాకాంక్షి ప్రోగ్రాము కలదు. పేదలకు ఈ గృహనిర్మాణము కొరకు పెద్ద సబ్సిడీ పథకాలు కలవు. ఇటువంటి పథకాలలో అత్యధిక లబ్ధిదారులు ఉండుటవలన అనుకోని నియమనిబంధనల ఉల్లంఘన మరియు సబ్సిడీ దురుపయోగమయ్యే కొన్ని అవకాశాలు ఉంటాయి. సాంకేతిక పరిజ్ఞానము ప్రాజెక్టు కార్యనిర్వాహణ మరియు ప్రభుత్వ కార్యనిర్వాహక సంస్థకు MIS సమర్థత మరియు ప్రజలకు, లబ్ధిదారులకు సమాన ప్రవేశ సమర్థత మరియు పౌరసమాజానికి సమాచారము పొందటానికి దోహదకారకమగును. ఈ పద్ధతి లబ్ధిదారుని అధునాతన సమాచారము, గృహనిర్మాణ స్థాయి, సబ్సిడీ వివరాలు, కార్యనిర్వాహక సంస్థ ద్వారా వస్తుపంపిణీ మరియు ప్రాసంగికమైన ఫోటోలు సునాయాసముగా జతపరుచుటలో దోహదపడును. ఇటువంటి ప్రభుత్వపాలన చొరవ వల్ల పేదలపట్ల ప్రభుత్వ ఉచ్ఛస్థాయి పారదర్శకత మరియు ప్రభుత్వ జవాబుదారిత్వము లభ్యమగును. ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం వాడుకతో ఎన్నో పథకాలను పౌరసేవాభావంతో అమలు చేయుచున్నది.

ప్రశ్నలు :

(ఎ) మీ ఉద్దేశంలో పరిపాలన మరియు సుపరిపాలన అనగానేమి ?

(బి) భారత దేశంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగింపదగిన మరి కొన్ని పథకాలను విశ్లేషించుము ?

(సి) పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞాన పాత్ర ఏమి ?

(డి) సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మెరుగైన పౌరసేవలు అందించుటకు ప్రభుత్వ కార్యాచరణ సూత్రాలను గురించి సలహా ఇవ్వుము.

(ఇ) "భారత దేశంలో విస్తృతంగాయున్న మానవ వనరుల స్థానంలో సాంకేతిక పరిజ్ఞానం వాడుక వ్యర్థప్రయోజనాలకు దారితీయును." ఈ వాక్యం దృష్ట్యా కథనమును వ్యాఖ్యానించి, దానికి మీ అభిప్రాయంతో నివారక చర్యలను సూచించుము.



www.sakshieducation.com